# యోగం లేదు

ముద్దంశెట్టి హనుమంతరావు



ఆ రోజు ఆదివారం –

సెలవురోజు గాబట్టి, కాస్త ఆలస్యంగానే జయశ్రీ కూరగాయల మార్కెట్టులో అడుగు పెట్టాను.

మార్కెట్టు రద్దీగానే వుంది.

ఓ చోట, రమణయ్య వంకాయలు బేరం చేస్తూండటం చూసి, నేరుగా అక్కడికి వెళ్ళాను.

"నమస్కారం రమణయ్యగారు" అన్నాను.

"నమస్కారం" ముక్తసరిగ అన్నాడాయన, ముళ్ళమీద నిల్చుని అన్నట్టుగానే వున్నాయా మాటలు.

"ఎలా అంటున్నాడండీ వంకాయలు ?" మళ్ళీ ప్రశ్న వేశాను.

"ఇంకా బేరం కుదరలేదండి !" వాటిలో మంచివి యెంచుతున్నాడు.

కుప్పగా పోసిన వంకాయల కేసి, పరీక్షగా, చూశాడు. బాగా వాడి వున్నాయ్. అక్కడక్కడా నల్లని మచ్చలేర్పడ్డాయి. తాజా కాయలు కావని, క్రితంరోజువయ్యుంటాయని ఖచ్చితంగా చెప్పేయొచ్చు. అందుకే, నాకు నచ్చలేదు. ఓ పది పైసలు యెక్కువయినా, తాజా కాయలు తీసుకెళ్తే తృప్తిగా వుంటుంది ... నాలో నేనే యిలా అనుకున్నా, ఆవి వాడిపోయిన వంకాయలని రమణయ్య గారితో చెప్పడానికి సభ్యత అడ్డొచ్చింది.

"మరోచోట చూసి వస్తానుండండి" అంటూ అక్కణ్ణుంచి జారుకున్నాను.

"మంచిది" ఓ పెద్ద రిలీఫ్ వచ్చినట్టుగా అన్న ఆ సమాధానం నాకు వినిపించింది.

రమణయ్య అటువంటి చౌకబారు వంకాయలు కొంటున్నందుకు, అతని పట్ల వల్లమాలిన జాలి కలిగింది నాకు. చుట్టు పక్కల నిగనిగలాడే, తాజా వంకాయలు కనిపిస్తూన్నా, అతను అటువంటి వాడిన వంకాయలు కొంటున్నాడంటే, బహుశా ఆర్థిక పరిస్థితి అంత బాగులేదేమో! కుటుంబ భారం అధికంగా వుండొచ్చునేమో ...అనిపించింది నాకు. నిజమే మరి! ఆపాటి పొదుపు చెయ్యకపోతే, యెక్కువ మంది వున్న సంసారాన్ని యీదుకు రావడం, యీ రోజుల్లో దుస్సాధ్యమే. అంతే కాదు –

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్,
బెడ్ షీట్స్, టవల్స్,
కార్పెట్ కవర్స్, సోఫా కవర్స్‌కు
దర్శించండి
ఫోన్: 73708
డెకొర్స
V.H.R కాంప్లెక్స్, బీసెంట్ రోడ్
విజయవాడ-2
PAPUB

డా॥ పి. వి. కె. రావ్, B. A.
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము గాంబుదా చేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కౌతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసుచేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తాయి విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.
గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!
7396 TG

# యోగం లేదు

రమణయ్య వేసుకున్న దుస్తులు చూసినా, వేసుకున్న చెప్పులు చూసినా, అతని పేదరికం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది పాపం, కుటుంబ పోషణ కోసం, తన సుఖాల్నీ, అవసరాల్నీ విస్మరిస్తోన్న అతని పట్ల జాలి యినుమడించింది. మధ్యతరగతి కుటుంబాల్లో చాలా మంది యిటువంటి దీనస్థితికి గురవుతున్నారేమో ననిపించింది.

ఈ ఆలోచనల నుంచి బైటపడకుండానే, శంకర్రావు యెదురయ్యాడు.

"ఏమిటండోయ్ రావుగారూ, పరధ్యానంగా యేదో ఆలోచిస్తూ పోతున్నారు! మార్కెట్టులో యింత పరధ్యానంగా తిరిగారంటే, మీ జేబు ఖాళీ అయిపోగల్దు జాగ్రత్త..." చిరునవ్వుతో అన్నాడు శంకర్రావు.

"ఆఁ...ఆఁ –మీరన్నది నిజమేననుకోండి, అదిగో ఆ వంకాయల దుకాణం దగ్గర రమణయ్యగార్ని కలిశాను. అతని గురించి ఆలోచిస్తూ, పరధ్యానంలో పడిపోయాను..." అన్నాను మెల్లిగా


"అతని గురించి మీరు ఆలోచించడ మెందుకండీ!" ఆశ్చర్యపోయినట్టు అడిగాడతను.

"ఏందుకేమిటండీ శంకర్రావుగారూ? ఆఫ్టరాల్, అతను మన కొలీగ్. అతని బాధల్నీ, బాధ్యతలు గురించి మనం ఆలోచించడంలో తప్పేంలేదు చూడండి, అతనెల్లాంటి చౌకబారు వంకాయలు కొంటున్నాడో! ఆర్థికపరమైన యిబ్బందుల వల్లనేగా! లేకపోతే, మంచి తాజా వంకాయలే కొనేవాడు. యింతేనా? అతను వేసుకొనే దుస్తులు, చెప్పులు, తైల సంస్కారం లేని ఆ చింపిరి జుత్తు, మాసిన గడ్డం ... యెల్లప్పుడూ దైన్యం తాండవ మాడుతూ వుండే అతని మొహం యివన్నీ చూస్తూంటే, పాపం–అతనికి సంసార బాధ్యతలు తలకు మించినట్టుగా వున్నాయని, యిట్టే పసిగట్టేయొచ్చు. అందుకే, అతణ్ని చూస్తూవుంటే, నాకు జాలి కలుగుతూ వుంటుంది రియల్లీ, ఐ పిటీ హిమ్" అన్నాడు, సానుభూతి ప్రకటిస్తూ.

శంకరావు ఫకాల్న నవ్వేశు రమణయ్య పట్ల, అతని దీనావస్థ పట్ల జాలి చూపడం మానేసి, ఇతనెందుకిలా నవ్వేడో నా వూహకి అందలేదు. రమణయ్య అసహాయతను అతను కావాలనే వెక్కిరిస్తున్నట్టనిపించింది నాకు. బాధతోపాటు, చిరుకోపం వచ్చింది.

"అతని పరిస్థితికి జాలిపడ్డం మానేసి, ఇలా నవ్వుతారేమిటండీ, శంకరావుగారూ? వేళాకోళంగా వుందా?" సీరియస్‌గా మొహం పెట్టి, అన్నాను.

శంకర్రావు నా మొహంలో కనిపిస్తోన్న కోపాన్ని చూసి చకితుడయ్యాడు.



"నవ్వుగాక, యేమిటండీ? రమణయ్య గారి గురించి మీకు తెలిసింది చాలా తక్కువ గాబట్టి, అతని బాహ్య స్వరూపం చూసి, మీరు యింతగా జాలి ప్రకటిస్తున్నారు తోటి వుద్యోగి కష్టాల్లో వున్నాడని, వూరికే బాధపడి పోతున్నారు కాని, ఇతని గురించి పూర్తిగా మీకు తెలిస్తే, మీ లోని 'జాలి' మంచు ముక్కలా కరిగిపోయి, అతణ్ణి విపరీతంగా అసహ్యించు కుంటారు" అన్నాడు శంకర రావు

శంకర రావు అభిప్రాయం ఏమిటో, నాకేం అర్థం కావటంలేదు.

"అంటే...?" ఆశ్చర్యంతో అడిగాను.

"మీరు భావిస్తున్నట్టు, రమణయ్య గారికేం తలకు మించిన సంసార బాధ్యతలు లేవు ఆర్థికపరమైన యిబ్బందులు అంతకంటె లేవు. ఆమాటకొస్తే, ఆర్థికంగా అతనికున్న ఆంతస్తు, సెబిలిటీ, మనలో ఎవ్వరికీ లేవంటే, మీరు విస్తుపోతారు. కాని, అది అక్షరాలా నిజం."

నిజంగానే, ఆశ్చర్యంలో ఓ క్షణంపాటు అవాక్కయ్యాను నేను. శంకర్రావు చెబుతున్నది నిజమేనా?... నమ్మలేకపోతున్నాను.

"ఏమిటి మీరంటున్నది శంకర్రావు గారూ?" కళ్ళింతవి చేసుకుని, ప్రశ్నించాను.

శంకర్రావు, సన్నగా మందహాసం చేశాడు. "నిజం రావుగారూ! నేను చెప్పిందాంట్లో అబద్ధంగాని, అతిశయోక్తిగాని లేశమాత్రం కూడా లేదు. అతని బ్రతుకే అంత! మీరు కొత్తగా వచ్చినవాళ్ళు కాబట్టి రమణయ్య గార్ని గురించి మీకంతగా తెలీదు. అతను నాకు గత పదేళ్ళుగా తెలుసు. అవకాశాలు వుండి కూడా, అనుభవించే యోగం అతనికీ జీవితంలో లేదేమోననిపిస్తుంది, ఆలోచిస్తే! కడుపునిండా తినడు. ఇంట్లో వాళ్ళని తిననివ్వడు. తాను తెచ్చిన దాంట్లోనే సరిపెట్టుకోమంటాడు. ఎవరికీ సరైన దుస్తులుండవు. సరదాలు అసలే వుండవు ఏమైనా అంటే 'పొదుపు' అంటూ పాట పాడుతాడు. కేవలం డబ్బు వెనకేయడమే అతని లక్ష్యం. అదే అతని ధ్యేయం. ఒక్కొక్కప్పుడు ఇంట్లో వాళ్ళు విసిగిపోతూ వుంటారని వినికిడి" అంటూ నాకు పూర్తిగా తెలీని రమణయ్య మనస్తత్వాన్ని క్లుప్తంగా చెప్పాడు.

నా చెవుల్ని నేనే నమ్మలేకపోయాను. ఇదంతా నిజమేనా?... శంకర రావు అన్నట్టు, నాలో రమణయ్య పట్లగల జాలి, సానుభూతి మంచుముక్కగా కరిగిపోయి, ఆ స్థానంలో చిక్కటి అసహ్యం చోటు చేసుకుంది.

"అయితే రమణయ్య అంత పిసినారా?"


"అనే అంతా అంటారు మరి?"





బ్రాంచీలు: 1) డా. వుళ్ళక్కీస్ట్రీటు, తెనాలి Phone: 150.
2) 1-3-166 రాజామొదలియారో స్ట్రీటు, కలాసిగూడా, సికింద్రాబాద్ Phone: 76160.

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు కలరు.




## యోగం లేదు

"పోనీ, అలాగయినా సంపాదించా డంటారా?"

"ప్రతి పైసానీ పాపాయిలా చూసుకునే అటువంటివాళ్ళు సంపాదించపోతే, యింకెవరు సంపాదిస్తారండీ! మీకు తెలీదుగా! నేను విన్నంతవరకూ అతనికి బ్యాంకులో యిరవై వేలుందిట..."

విస్తుపోయాన్నేను.

"అంత డబ్బు వుంచుకుని, యిలా ఖర్మేమిటి? డబ్బు లేనివాడిలా యిందుకలా పేదరికాన్ని అనుభవించాలి? కడుపునిండా తిండీ, కట్టుకుందుకు మంచి బట్టలు నోచుకోలేని అతని బ్రతుకులో డబ్బుకి విలువేముందండీ?" అన్నాను.

"ఆ విలువేమిటో అతనికే తెలియాలి మరి! అయినా, అనుభవించే యోగం లేనప్పుడు, యిల్లాంటి బుద్ధులే పుడుతూంటాయి. నొసట రాసిందెవ్వరూ తప్పించుకో లేరండీ! మీరన్నారే 'ఖర్మ' అని... అదే కరెక్టయిన డెఫినిషన్" నవ్వుతూ అన్నాడు శంకర్రావు.

శంకర్రావు చెప్పింది అక్షరాలా నిజమని పించింది. రమణయ్యపట్ల నాకు అసహ్యంతో కూడిన ఆవేశం పెల్లుబికింది. అతని దగ్గరికి వెళ్ళి ఛెడా మడా, తిట్టేయాలన్నంత వుక్రోషం వచ్చింది. కాని, హద్దుమీరి ప్రవర్తించకూడదన్న యింగితానికి లోబడి, ఆవేశాన్ని బలవంతంగా అణచుకున్నాను. డబ్బు చాలక పేదరికాన్ని అనుభవిస్తున్న వాళ్ళు కొందరైతే, డబ్బుండీ కూడా కటిక దారిద్ర్యాన్ని కౌగలించుకునేవాళ్ళు కొందరుంటారేమోననిపించింది. వింత చిత్రమైన లోకం! "శంకర్రావుగారూ, ఒక నిజాన్నిచెప్పి నాకు చాలా వుపకారం చేశారు. వస్తా మండండి... వేళవుతోంది..." అంటూ ముందుకు సాగిపోయాను.

* * *

ఆరోజు మంచీ, రమణయ్యను చూస్తే జాలి కలగడం లేదు సరిగదా, ఒకవిధమైన జుగుప్స యేర్పడింది. నా యీ జుగుప్స అతని కేవిధంగానూ హాని చెయ్యక పోయినా, యిన్నాళ్ళూ నాలో నిండిన 'జాలి'ని శాశ్వతంగామింగివేసింది.